# నిర్విరామ ప్రజాఆందోళనాకారుడు, ప్రజాస్వామ్య హక్కుల ఉద్యమనేత
# కామ్రేడ్ కుక్కల ఏసుగార్కి జోహార్లు



**నిర్విరామ** ప్రజాఆందోళనాకారుడు, ఇరు తెలుగు రాష్ట్రాల ఓపిడిఆర్ అధ్యక్షులు కామ్రేడ్ ఏసు (73 సం॥లు) 15-6- 2023న విజయవాడలో అనారోగ్యంతో కనుమూశారు. సిపిఐ(ఎం-ఎల్) రాష్ట్రకమిటి కామ్రేడ్ ఏసుకు జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియ జేస్తోంది.

ఐదున్నర దశాబ్దాల ఉద్యమ జీవితంలో కా॥ఏసు నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని వున్నారు. పేద దళితవర్గంలో జన్మించిన కా॥ఏసు, శ్రామికవర్గ ఉద్యమాలలో పాల్గొని, హక్కుల కోసం తోటి శ్రామికులతో కలసి దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా నిలబడ్డారు. కా॥ఏసు పీడిత ప్రజా ఉద్యమనాయకుడు. తొలినాళ్ళలోనే కమ్యూనిస్టు రాజకీయాలవైపు మళ్ళిన కా॥ఏసు, కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన అనేక ఒడిదుడుకులు, విభజనల సందర్భంగా కా॥తరిమెల నాగిరెడ్డి రాజకీయ విధానాలవైపు నిలిచారు. కమ్యూనిస్టు ఉద్యమంపై, మార్క్సిస్టు సిద్ధాంతంపై జరిగే దాడులను నిరసిస్తూ, కమ్యూనిస్టు సిద్ధాంత అవగాహనకు కట్టుబడి కడదాకా కృషిచేశారు.

విజయవాడ నగరంలో గిరిపురం, అరుల్ నగర్, క్రీస్తురాజపురం మొదలైన ప్రాంతాలలో గుడిశెవాసుల స్థలాల ఆక్రమణ ఉద్యమానికి కామ్రేడ్స్ కోటయ్య, పూర్ణ, మదార్ తదితరులతో కలిసి మిలిటెంట్‌గా సాగిన పోరాటాల్లో కా॥ఏసు క్రియాశీలకంగా కృషి చేశారు. చెప్పుల తయారీ కంపెనీ కార్మికుల పోరాటం, రైల్వే కార్మికుల ఉద్యమాలలో చురుకైన పాత్ర నిర్వహించారు. దళితుల శ్మశానస్థలం కోసం పట్టు విడవకుండా అందరినీ కలుపుకొని పోరాడి విజయం సాధించారు. హక్కుల ఉద్యమంలో పెడధోరణు లెదుర్కోవటంలో, నిక్కచ్చిగా నిలవటంతోపాటు, దానిని ఐక్యంగా కొనసాగించటానికి తపన చెందారు.

హక్కుల ఉద్యమనేతగా అసంఖ్యాక నిజనిర్ధారణ కమిటీలలో భాగస్వామిగా, నాయకునిగా వ్యవహరించి అనేక వాస్తవాలని వెలుగులోకి తెచ్చారు. ప్రజాఉద్యమ క్రమంలో అనేక కేసులు, నిర్బంధాలను ఎదుర్కొన్నారు.

ప్రజలపట్ల, నమ్మిన సిద్ధాంతంపట్ల, అంకిత భావంతో, ఆచరణయుతంగా కడదాకా సాగిన కా॥ఏసుకు సిపిఐ(ఎం-ఎల్) రాష్ట్రకమిటి జోహార్లర్పిస్తోంది.

**విజయవాడ** | **రాష్ట్రకమిటి**
**16-6-23** | **సిపిఐ(ఎం-ఎల్)**